జాతకం

పేరు: మంచికలపాటి శ్రీనివాససింగ్
పుట్టినతేది: 04-11-1983, సాయంత్రం: 05:54 ని॥, ఊరు: నెల్లూరు
ప్రశ్న: మేడమ్, నేను ఎంసీఏ(2007)లో పూర్తి చేసాను. నాకు మంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఎప్పుడు వస్తుంది. పెళ్ళి ఎప్పుడు అవుతుంది.

పడుతున్న నష్టమునకు తగినంత ఫలము రావటం కొంచెం కష్టమే.

ఏలినాటి శని ప్రభావము వలన, అనేక అవకాశములు అందుబాటులోకి వచ్చినట్లే వచ్చి జారిపోతు న్నాయి. వృత్తి, వివాహము ఒక దానితో ఒకటి వెంట వెంటనే జరిగే అవకాశా లున్నాయి. అయితే 2014 జూన్ తర్వాత అన్నిటికీ అనుకూలము.

పరిహారాలు:

- శని, బుధ, గురు జపము
- పడమర మంచిది కాదు మీ బాల్కనికి
- 'కెంపు', పుష్యరాగం ధరించగలరు
- తూర్పు, ఈశాన్యం మంచి దిక్కులు

★★★

పేరు: అనిల్‌కుమార్ బోగాజు
పుట్టినతేది: 02-10-1982,
ఉ॥ 8:00 - 9:00 ని॥,
పుట్టిన ఊరు: సూర్యపేట
ప్రశ్న: మేడమ్, నా జీవితం మరియు ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి.

దాదాపు 2012 నుండి 2014 దాకా సమయం అంత ఆశించిన ఆశాజనకంగా లేకున్న కష్టపడి నెట్టుకు వస్తుంటారు. అయితే రకరకాల ఉద్యోగాలు మారే అవకాశాలున్నాయి. అప్పటి దాకా 2015 నుంచి టర్నింగ్ పాయింట్.

పరిహారాలు

- ప్రతి 'ఆదివారం' దేవాలయ సందర్శన
- ఆదిత్య హృదయం వినటం
- కెంపు, తూర్పు దిక్కు పనికి రావు
- 'ఇంద్రనీలం' కెరెట్ పైన కుడిచేతి మధ్య వ్రేలుకి ధరించండి అంతా మంచి జరుగుతుంది.

★★★

పేరు: బి. కృష్ణ
పుట్టినతేది: 08-05-1980
పుట్టిన సమయం: ఉదయం: 7:20 ని॥
పుట్టిన ఊరు: శ్రీకాకుళం జిల్లా
ప్రశ్న: నా జాతకం, పరిహారాలు వివరించండి?

మీది ధనిష్ఠ నక్షత్రం, రెండవ పాదం, వృషభలగ్నం. నడుస్తున్నది గురు/శుక్ర దశ!. మీ జాతకము సంపూర్ణంగా తెలుసు కోవాలంటే... పర్సనల్‌గా అపాయిం ట్‌మెంట్ తీసుకొని కలిస్తే మంచిది.

వీలయినంతవరకూ 'పడమర' గుమ్మం వద్దు. చేతికి నీలం + పచ్చ కలిపి ధరిం చటం మంచిది. మీరు అడుగుదామనుక్కు ప్రశ్నలతో పర్సనల్ అపాయింట్‌మెంట్ ద్వారా కలవటం మంచిది.

★★★

పేరు: ఎం.శ్రీకాంత్
పుట్టినతేది: 06-07-1992
సమయం: సా॥ 11: 00, ఊరు: హైదరాబాదు
ప్రశ్న: మేడమ్, నా జాతకం గ్రహస్థితుల గురించి వివరించండి?

ప్రస్తుతం ఏలినాటి శని చివరిలో వున్నారు. నడిచే దశ కూడా రాహువులో బుధ స్థిమితం తక్కువగా వుంటుంది. ఏది చేసినా అంతగా కలిసి రాదు. ఇంకా కొంతకాలం సహనం అవసరం. చాలా కష్టపడితే గాని ఆశించిన ప్రయోజనం పొందటం జరగదు. భగవంతుని కృప అవసరం. వీలయినంత వరకూ 'ఉత్తరం'గుమ్మం లేకుంటే మంచిది.

చేతికి పచ్చ, గోమేదికం కలిసిరావు. 'ముత్యం' ఒక కెరెట్ పైన కుడిచేతి ఉంగరం వేలుకి ధరించాలి. ప్రతి బుధవారం దేవాలయ సంద ర్శన చాలా అవసరం.

★★★

పేరు: వై. ప్రసన్న కుమార్
పుట్టినతేది: 21-11-1976
పుట్టిన సమయం: సా॥ 4:10
పుట్టిన ఊరు: పొన్నూరు, గుంటూరు జిల్లా
ప్రశ్న: నా మానసికస్థితి ఎలా ఉంటుంది తెలుపగలరు?

నడుస్తున్నది ఏలినాటి శని. ఇంకా గురుబలం కూడా తక్కువగా వున్నది. అంతేకాక కేతువులో కేతువు అంతర్దశ. దీని వలన మనసు స్థిమితం తక్కువ. తీసుకునే నిర్ణయాలలో బలం కొంత తక్కువగా ఉంటుంది. పరిహారాలు పాటించి మంచి ఫలితము పొందగలరు.

- వినాయకునికి హోమం చేయించటం
- పడమర ముఖం కాకుండా వుండటం
- శనివారం దేవాలయ సందర్శన
- చేతికి 'కెంపు, పుష్యరాగం' కలిపి ధరించాలి
- శని, గురు, కేతు గ్రహాల జపం అవసరం

ఇవి అన్నీ పాటించాలి అన్ని విధాలుగా స్థిమితం ఉంటుంది.

★★★

పేరు: స్రవంతి, పుట్టినతేది: 14-01-1982
సమయం: కరెక్టుగా తెలియదు
పుట్టిన ఊరు: కర్నూలు జిల్లా
ప్రశ్న: నేను జాబ్ చేయాలనుకుంటున్నా ను, కానీ వీలుపడటం లేదు. భవిష్యత్తులో నేను జాబ్ చేయగలనా? దయచేసి వివరంగా తెలుపగలరు?

మీకు మంచి జాబ్ రావడానికి 'శ్రీ రాజతంగ్యైనమః' అని నిత్యం గంట పఠించుట అవసరం. అయితే డిసెంబర్ లోగా జాబ్ వచ్చినా, రాగల రెండు సంవత్సరాల తర్వాత ఆశించిన ఎదుగు దల ఉంటుంది. అంతే ప్రస్తుతం వచ్చే జాబ్‌లో రాజీ పడగలరు. ప్రతి ఆదివారం సూర్య నమస్కారాలు మేలు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : .....
పుట్టిన తేదీ : .....
పుట్టిన సమయం : .....
పుట్టిన ఊరు (మండలం) : .....
ప్రశ్న : .....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి.

'జాతకం' 'సూర్య' ఆదివారం
Surya Soudha, Plot.No.2-58/1/185,
Near Ayappa Society,
Chandanayak Thanda, Madhapur, Opp:
Cyber Towers, Hi-Tech City, Hyderabad - 57
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

రాశిఫలం

27-10-2013 నుండి 2-11-2013

మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ)

బంధువుల నుండి సహకారం లభించును. ఆకస్మిక ప్రమాదములు కలిగే అవకాశం ఉన్నది కావున సా హస, ప్రమాదకరమైన వృత్తులలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఆదాయం పెరుగుతుంది. శుభ కార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహంలో నోములు, వత్రములు వంటివి జరిపిస్తారు.

వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥ (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

మీ కుటుంబంలో ఒకరికి సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. సంతానంలో ఒకరికి మంచి ఉద్యోగం వస్తుంది లేదా వారి ఆదాయం పెరుగుతుంది. తండ్రి ద్వారా ఆర్థిక సహాయం లభిస్తుంది. పు ణ్యక్షేత్రములను సందర్శిస్తారు. స్థిరాస్థులు విలువ పెరుగుతుంది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

మిథునం: మృగశిర 3, 4 పా॥ అర్ధ. పునర్వసు 1, 2, 3 పా॥ (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

ఆపదలో ఉన్న స్త్రీకి అన్ని విధాల సహాయపడతారు. దూరప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక కేంద్రాలను సం దర్శిస్తారు. పోటీలలో విజయం సాధిస్తారు. ఆత్మ రక్షణకు కావలసిన విద్యల నేర్చుకుంటారు. అన్న దమ్ములు సహకరిస్తారు. జీవిత భాగస్వామికి వృత్తిలో అభివృద్ధి వచ్చి ఆదాయం పెరుగుతుంది.

కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష (హీ, హూ, హే, హెూ, డా, డీ, డూ, డే, డో)

విద్యార్థులు ఉన్నత విద్యలో చేరేందుకు కావలసిన ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నత పదవితోపాటు ఆదాయం కూడా పెరుగుతుంది. బంధువుల రాకపోకల వలన ఖర్చులు విపరీతంగా పెరుగును. నూతన ప్రణాళికలకు ఆలోచనలు అమలు చేయుటకు తగిన సమయం.

సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥ (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. కంటి, శిరో సంబంధ వ్యాధులు బాధిస్తాయి. జీవిత భాగస్వామికి నూతన ఉద్యోగం వస్తుంది. అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. బంధువు లతో మనఃస్పర్థలు ఏర్పడతాయి. నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.



కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥, (టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)

వ్యాపారులకు ఆదాయం పెరుగుతుంది. సిని పరిశ్రమల వారికి, రచయితలకు గుర్తింపు వస్తుంది. ఉపవాసముల పేరుతో శరీరము కృశించుటకు ప్రయత్నం చేస్తారు. కోర్టు వ్యవహారములు వలన వృధా ప్రయాణములు వలన ధన నష్టము జరుగును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥ (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులలో చేరుటకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. కంప్యూటర్ రంగం లోని వారికి విదేశ అవకాశములు వస్తాయి. ఫైనాన్స్ రంగంలో ఉన్నవారికి అభివృద్ధి ఉంటుంది. ఉన్న త విద్యా సంకల్పము నేరవేరుతుంది. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

గృహ నిర్మాణం చేస్తారు. గృహ అవసరాలకు కావలసిన విలువైన వస్తువులు కొంటారు. నిరుద్యోగులకు దూరప్రాంతలో ఉద్యోగం వస్తుంది. భార్యకు అనారోగ్యం కలుగును. అన్యస్త్రీలతో పరిచయం కలుగును. స్థిరాస్థుల విలువ పెరుగుట వలన వాటిపై ఆదాయం పెరుగుతుంది.

ధనుస్సు: మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥ (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ధా, బే)

చేడు వ్యసనములపై కోరిక కలుగుతుంది. చెడు అలవాట్లు ఉన్న వ్యక్తులతో స్నేహం చేస్తారు. ఋణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. విద్యార్థులు ఉన్నత విద్య కొరకు విదేశ ప్రయత్నాలు ఫలిస్తాయి. కంప్యూటర్, ఫైనాన్స్ రంగంలో ఉద్యోగ ప్రయత్నం చేయువారి ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరం: ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥ (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

బ్యాంకు ఉద్యోగులకు, కంప్యూటర్ రంగంలోని వారికి మంచి అవకాశములు వస్తాయి. దూర ప్రాం తంలో ఉన్న బంధువులను కలుసుకుంటారు. స్థిరాస్థులు అభివృద్ధి చేస్తారు. వివాహ ప్రయత్నములు వాయిదా పడతాయి. రాజకీయ నాయకులకు మంచి అవకాశములు వస్తాయి.

కుంభం: ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥ (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

గతంలో మీరు పెట్టిన పెట్టుబడిపై మంచి లాభములు వస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి అవకాశమలు వస్తాయి. కళాకారులకు విదేశ అవకాశములు వస్తాయి. భార్యకు అనారోగ్యం ఏర్పడుతుంది. నూతన స్త్రీలతో పరిచయం కలుగుతుంది. శుభకార్యముల కొరకు పెద్ద మొత్తంలో ధనం వ్యయం అగును.

మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి (దీ, దూ, శ్యాం, ఝా, ధా, దే, దో, చా, చీ)

స్థిరాస్తుల విషయంలో బంధువులతో తగాదాలు కలుగును. ముఖ్యమైన ప్రయాణములు, శుభకార్య ములు వాయిదా పడును. గృహ అవసరాల ఖర్చులు ఎక్కువ అవుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికా కు కలిగిస్తాయి. దూరప్రాంత ప్రయాణములలో నూతన వ్యక్తులతో పరిచయం కలుగుతుంది.